మణికంఠ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-కాశిబుగ్గ



మణికంఠ కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హామీ ఇచ్చారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని మణి కంఠ కాలనీలో మణికంఠ కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవానికి ఎమ్మెల్యే అరు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసం దర్భంగా ఆయన మాట్లా డుతూ కాలనీలో మిగిలిన సిసి రోడ్లు డ్రైనేజ్ పనులకు కావలసిన నిధులు కేటాయిస్తారన్నారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మణికంఠ కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా గుల్లపల్లి రాజ్ కుమార్, అధ్యక్షునిగా పోతు చంద్రశేఖర్ ఉపాధ్యక్షులుగా చల్లా సాంబలింగం, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్య దర్శిగా ఓదెల తిరుపతి, జాయింట్ సెక్రెటరీగా కంచ శ్రీనివాస్ కోశాధికారిగా కంచ మహేందర్ ఎన్నికయ్యారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

ఐలమ్మ పోరాటాలు స్ఫూర్తిదాయకం:ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



చాకలి ఐలమ్మ పోరాటాలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని చాకిలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట వారసత్వంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామన్నారు. నాడు నిజాం నిరంకుశ పాలనపై ఐలమ్మ సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహరెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, పుట్టపాక కుమారస్వామి, కొల్లూరి లక్ష్మీనారాయణ, గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ.గోపాల్, పలువురు కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

కోట ఆక్రమణ..మొరం విక్రయం..దారి కబ్జా..

దారి లేకుండా అడ్డంగా కంచే వేసిన వైనం.

ఆవేదనకు గురవుతున్న రైతులు.

కాపాడాలని రెవెన్యూ సిబ్బందికి మొర



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో పురాతన కాలం నాటి మట్టికోటను ఆక్రమించి, మొరాన్ని అమ్ముకుని, పక్కనే ఉన్న రైతుల బండ్లబాటను కబ్జా చేసి,దారికి అడ్డంగా కంచవేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన మర్రి వెంకటయ్య అనే రైతు 20 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 75/ఈలో భూమిని కొనుగోలు చేశాడు. ఆ భూమికి కాపులకనపర్తి,గాడేపల్లి రోడ్డు నుండి కోట పక్క నుండి అనాదిగా బండ్లబాట ఉంది. ఆ బాట ద్వారా రైతులు పంట చేలకు రాక పోకలు,వ్యవసాయ అవసరాలకు బండ్లు,ట్రాక్టర్లు నడిపించేవారు. ఈమధ్య బండ్లబాట పక్కన ఉన్న సుతారి రాంప్రసాద్ అనే వ్యక్తి రాజకీయ అండదండలతో, కొంతమంది కబ్జాదారులతో కలిసి ఆ బండ్లబాటను కబ్జా చేసి దారి లేకుండా సిమెంటు కనీలతో కంచె వేయించాడని బాధిత రైతులు మొరపెట్టుకున్నారు.రైతులు వచ్చే బాటలో వరద నీరు పోవడానికి అడ్డంగా వేసిన మోరిని పగలగొట్టి దారికడ్డంగా కంచ వేసి బాధితులను బెదిరిస్తున్నాడన్నారు. ఈ విషయమై మీడియా సమావేశంలో గుంటూరుపల్లి రైతులు మాట్లాడుతూ, కాపుల కనపర్తి గ్రామానికి చెందిన మర్రి వెంకటయ్య గత 20 సంవత్సరాల క్రితం రెండు ఎకరాల భూమిని సర్వేనెంబర్ 75/ఈలో కొనుగోలు చేశాడని అనాదిగా మాకు రైతులందరికీ కోటకట్టెంబటి దారి ఉన్నదని ఇప్పుడు సుతారి రాంప్రసాద్ దౌర్జన్యంగా రోడ్డుకు అడ్డంగా కంచవేయడం సరికాదని వారు తెలిపారు. కోటకట్టమట్టి తవ్వి అమ్ముకోగా అతనికి ఎమ్మార్వో 25వేల రూపాయల జరిమానా వేశారన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా సదరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, రెవెన్యూ అధికారులకు తెలిపి పంచనామా చేయించి తగిన న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారన్నారు.రైతులు ఈ విధంగా ఇబ్బంది పడుతున్నా ఏ ఒక్కరు పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా కలెక్టర్,రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేసి వ్యవసాయ భూములకు వెళ్లే బాటను ఇప్పించాలని లేనిపక్షంలో న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మర్రి వెంకటయ్య, జిల్లెలమూడి నరసింగరావు,ఊకంటి భద్రయ్య,కొత్తపెల్లి భద్రయ్య,మందలపు మల్లికార్జున్ తదితర రైతులు పాల్గొన్నారు.

బహుజన వర్గాలకు స్ఫూర్తి దాత చాకలి ఐలమ్మ: మేయర్

నవతెలంగాణ-వరంగల్



బహుజన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత ,జిల్లా కోపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, వరంగల్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు గుడెల్లి రామచంద్రు, వరంగల్ రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మధు చందర్, సంబంధిత వారితో కలిసి నగర మేయర్ పాల్గొని చాక లి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలవేసి శ్రద్ధాం జలి ఘటించారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టం లో అలుపెరగని పోరాట ఉద్యమం చేసి బానిస లుగా ఉన్న వారిని విముక్తి చేసిన ధీరురాలు చాకలి ఐలమ్మ గా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహనీయుల జయం తులు వర్ధంతిలు, ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు .

ఉత్తమ జీపీగా చింతనెక్కొండకు జిల్లాస్థాయి అవార్డు

నవతెలంగాణ-పర్వతగిరి



స్వచ్ఛభారత్ నేషనల్ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో భాగంగా మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ చింతనెక్కొండ కు జిల్లాస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు మరోసారి ఎంపికైన నేపథ్యం లో ఆదివారం రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పార్లమెంటు సభ్యులు పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య చేతుల మీదుగా చింత నెక్కొం డ గ్రామ సర్పంచ్ గటిక సుష్మ మహేష్ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచయతీ పాలక వర్గం సభ్యులు,గ్రామ పుర ప్రముఖులు,స్థానికులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కమల,డిఆర్డిఎ పిడి సంపత్ రావు, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,ఎంపిఓ పాక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ ఏనుగల్ కు కూడా ఉ త్తమ గ్రామపంచాయతీ అవార్డును అందుకున్నట్లు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు.

జీపీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏబీతండా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు 20లక్షల నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ మాలోతూ ప్రమీల గోపి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన కోసం చేస్తున్న నిర్మాణ పనులను పరిశీలన చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఈ నెల11న భూమిపూజ, శంకుస్థాపన కు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కమలాపంతులు,జడ్పీటీసీ బానోత్ సింగులాల్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అలం ఖానిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ 40 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ అనంతలక్ష్మీరవి,ఎంపీటీసీ ఫోరం అధ్య క్షులు శ్రీనివాస్, మాజీ ఛైర్మన్ సోమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉపసర్పంచ్ నర్సయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు నర్సయ్య, మండల నేతలు పాల్గొన్నారు.

పోరుకు సిద్ధమైన 'కార్మికులు'

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

నేడు వరంగల్ కార్పొరేషన్ ఎదుట మహాధర్నా..

సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్, ఐఎన్‌టీయూసీ, జేపీసీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్, ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 30 వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నాయి. ఇప్పటి వరకు వరంగల్ మహా నగర కార్పొరేషన్‌లో 5000 కరపత్రాలను పంపిణీ చేశారు. కార్పొరేషన్ పరిధి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, 452మంది కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, మలేరియా విభాగం కార్మికులు, హార్టికల్చర్ కార్మికులు, జవాన్లు, కార్మికులు, డ్రైవర్లు, వివిధ కేటగిరీలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు వరంగల్ నగరవ్యాప్తంగా 66 మున్సిపల్ డివిజన్లలో, మెయిన్ రోడ్లలో పనిచేసే కార్మికులు, రాత్రిపూట పనిచేసే కార్మికులతో వారి హాజరు పాయింట్లలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పర్మినెంట్, వేతనాల చెల్లింపు, అధికారుల వేధింపులు, కార్మికులకు సరఫరా చేయాల్సిన చీపుర్లు, యూనిఫామ్ కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, టవల్స్,ఇతర పరికరాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు జేపీసీ దృష్టికి తీసుకొచ్చారు. కార్మికులు రోడ్ల పై పనిచేస్తున్న క్రమంలో పలుమార్లు వాహనాలు ఢీకొట్టడం వల్ల చనిపోయిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకోవడంలో పాలులు నిర్లక్ష్యం వహిస్తున్న దుస్థితి నెలకొంది. 450 మంది అవసర కార్మికులకు పెరిగిన 11వ పీఆర్సీతో కలిపి రూ.15,600 జీవో - 60 ప్రకారం అమలు చేయాల్సి ఉంది. కానీ, వరంగల్ నగర కార్పొరేషన్ పాలకవర్గం, ఉన్నతాధికారులు అమలు చేయని పరిస్థితి ఉంది. 2021 జూన్ నుండి పెరిగిన పీఆర్సీ వేతనాలు కోల్పోవాల్సి వస్తోంది. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించక ఈఎస్ఐపిఎఫ్ ఐడి కార్డులు ఇవ్వడం వల్ల వారు తీవ్ర మనోవేదన గురవుతున్నారు. హార్టికల్చర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కేవలం రూ.10,500 మాత్రమే ఇస్తున్నారు. మలేరియా విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ రూ.15,600 అమలు చేయడం లేదు. 2011, 2012 లో ప్రభుత్వ ట్రాక్టర్లు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లకు రూ.19,500 మేడే సందర్భంగా పెరిగిన వాటితో కలిపి రూ.20,500 ఇస్తున్నారు. కానీ, వరంగల్ కార్పొరేషన్‌లో 80మంది ట్రాక్టర్ల డ్రైవర్లకు, సుమారు 250 ప్రభుత్వ స్వచ్ఛ ఆటోలు నడుపుతున్న డ్రైవర్లకు కేవలం రూ.12,500 మాత్రమే ఇస్తూ శ్రమదోపిడీ చేస్తున్న దుస్థితి నెలకొంది. వారందరికి రూ.20,500 అమలు చేయాల్సి ఉంది. పక్కనే ఉన్న ఖమ్మం కార్పొరేషన్ లో, కరీంనగర్ కార్పొరేషన్ లో 2021 జూన్ నుండి 11వ పిఆర్సి సందర్భంగా ఆయా కార్పొరేషన్ లో కౌన్సిల్స్ ఆమోదం చేసి జవాన్లకు డ్రైవర్లకు రూ.19500, మేడే సందర్భంగా పెరిగిన వాటితో కలిపి రూ.20500 ఇస్తున్నారు. కానీ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద మహానగరం వరంగల్ కార్పొరేషన్‌లో అమలు చేయకపోవడం పట్ల అనుమానాలు తలెత్తుతున్నాయి. కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక సేవలు మున్సిపల్ కార్మికులు అందించారు. కానీ, పాలకులు వారు పట్టించుకోకుండా మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డ్యూటీలో ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.5లక్షల నష్ట పరిహారం కూడా ఇవ్వకుండా, కుటుంబంలో ఉద్యోగం వెంటనే ఇవ్వాల్సి ఉండగా సంవత్సరం ఆరు నెలలు అయినా ఇవ్వని దుస్థితి నెలకొంది.

కటింగ్‌లు పోను వచ్చేది నామమాత్రమే..

మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఇప్పటివరకు కేవలం రూ.15,600 మే డే నుండి పెరిగిన వాటితో కలిపి రూ.16,600 చెల్లిస్తున్నారు. ఇందులో ఈఎస్ఐ పీఎఫ్‌తోపాటు ప్రతి నెలా రూ.500 నుండి రూ.3000 వరకు ఆప్షన్ల పేరుతో కట్ చేస్తున్న పరిస్థితి. ఇలా చేతికొచ్చే డబ్బులతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు(సెప్టెంబర్ 11) మహాధర్న కార్యక్రమంకు కార్మికులు సిద్ధమయ్యారు. తమ సమస్యలు పరిష్కారం చేసేంతవరకు ధర్నా కొనసాగిస్తామని తేల్చి చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పాలకవర్గం, ఉన్నతాధికారులు చొరవతీసుకుని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మిక సంఘాలు(సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్, ఐఎన్‌టీయూసీ, జేపీసీ) డిమాండ్ చేస్తున్నాయి.

తక్షణమే సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి. నిత్యం అనేక సేవలందిస్తున్న వారిని పాలకులు విస్మరించడం దారుణం. కరోనా కాలంలోనూ ప్రాణాలు తెగించి అనేక సేవలందించారు. వారిని పొగడ్తలతో కొనియాడి సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం తగదు. కార్మికులకు నామమాత్రపు వేతనాలు ఇచ్చి శ్రమదోపిడీకి పాటుపడటం హేయమైన చర్య. ఇప్పటికే తాము అనేక రూపాల్లో ప్రభుత్వానికి నిరసనలు తెలిపాం. అయినా స్పందించకపోవడం బాధాకరం. దీంతో ప్రజా సంఘాలను కలుపుకొని నేడు మహా ధర్నాకు పిలుపునిచ్చాం. అయినా ప్రభుత్వంలో చలనం లేకుంటే పోరాటం ఉధృతం చేస్తాం.

-టి.ఉప్పలయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి

నష్టపరిహారం చెక్కులతో ఊర్లలో పండుగ వాతావరణం: ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలో నర్సంపేట నియోజకవర్గంలోనే ఇన్‌పుట్ సబ్సిడి చెక్కుల పంపిణీతో ఊర్లలో పండుగ వాతావరణం నెలకొందని, రైతన్నలకు న్యాయంచేసే విషయంలో నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్షంకు పాత్ర, క్యారెక్టర్, ప్రతిపక్ష క్యారెక్టర్ అవసరమేలేదన్నారు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అలంఖానిపేట రైతు వేదికలో పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ సర్పంచ్ అలంతలక్ష్మీరవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది హాజరయ్యారు. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్నూరపు శ్రీనివాస్, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, మాజీ ఛైర్మన్ గుంటుక సోమయ్యలతో కలిసి రైతులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని అలంఖానిపేట, బొల్లికొండ గ్రామాల్లో 722 మంది రైతులకు గాను 617 ఎకరాలకు రూ.60.72 లక్షలు చెక్కులు మంజూరు జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు ఏజెండాలేని నియోజకవర్గం నర్సంపేట నిలిచిందన్నారు. నియోజవర్గం రైతుకు కావాల్సినవన్నీ, నియోజవకర్గ రైతు బిడ్డగావ్యవసాయ రంగానికే మద్దతు నిస్తూ , రైతుకు ఏరూపంలోనేనా నష్టాన్ని చెల్లిస్తామన్నారు. ప్రకృతివైపరీత్యాల చట్టంలో నష్టాలను సకాలంలో గుర్తించి దేశంలో పంటల నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడి చెక్కులను అందించి ఆదుకున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. భూముండి, సేద్యం చేసుకుంటే చాలంటూ ఆలోచించి భూహక్కులతో సంబంధంలేకుండా కేసిఆర్ రాష్ట్ర ఖజానా నుంచి చెక్కులను అందిస్తున్నారన్నారు. నా రెండు కళ్లతో నియోజకవర్గ రైతన్నల అభివృద్ధి వైపే ఆహర్నిశలు శ్రమిస్తానన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు మళ్లీ సర్వే చేయించాలంటూ కలెక్టర్‌తో ఉత్తర్వులు ఇప్పించానన్నారు. ఆనాడు 2014కాలంలో వడగండ్ల వానతో భారీగా నష్టపోయిన రైతన్న ఆదుకోలేక చేళ్లను సైతం పరిశీలించకుండా, దరఖాస్తు పెట్టకుండా నేడిప్పుడు మొరుగుతున్నారంటూ కాంగ్రెస్ నేతలపై ఎమ్మెల్యే మండిపడ్డారు.

రైతులను ఆదుకోలేనోళ్లు నోళ్లకు శాశ్వతంగా తాళాలేసుకోవాలి

ఆనాడు మాట్లాడలేనోడికి ఈరోజు మాట్లాడే హక్కులేదని, ఆనాడు, ఈనాడు, ఎనాటికైనా రైతు బాధ్యుడుని నేనన్నారు. రైతులకు న్యాయంచేసే విషయంలో నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్షంకు పాత్ర, క్యారెక్టర్, ప్రతిపక్ష క్యారెక్టర్ అవసరమేలేదన్నారు. రైతుల బాగోగులను ఆదుకునే సామర్థ్యంలేనోళ్లు నోళ్లకు శాశ్వతంగా తాళాలు వేసుకోవాలన్నారు. వాళ్ళిద్దరిలా నేను కాంట్రాక్టర్‌ను కాదు...రైతు బిడ్డగా వ్యవసాయ చేసిన వ్యక్తిగా, కేసిఆర్ ప్రభుత్వంలో ప్రతినిధి హామీనిస్తున్నాను. ఆందోళన చేస్తున్న వ్యక్తులు ఉనికి కోసం తప్పా మరోకటి కాదన్నారు. ప్రతి ఇంటికి పథకం చేర్చుతూ ఆ ఇంటిలో కుటుంబ సభ్యుడిగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఏవో కార్యాలయంపై దాడి అన్యాయమన్నారు. రౌడీ, గుండా రాజకీయాల కోసం అమాయకులను బలిచెయ్యొద్దన్నారు. నెక్కొండలో ఇటీవల 30 మంది ధర్నాలో పాల్గొంటే 26 మంది చెక్కులందుకున్నవాళ్లే ధర్నాలో పాల్గొనడం విడ్డూరం. రైతన్నకు వెన్నుదన్నుగా నిలించేందుకు రాష్ట్రంలో ఒక్క నర్సంపేట నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన వ్యవసాయ యంత్రాల ప్రాజెక్టును రూ.75 కోట్లతో మంజూరు చేయించామన్నారు.75 కోట్ల యంత్రాలు 50 శాతం సబ్సిడిపై రైతులకు ఇవ్వాలని పైపులు, మోటార్లు, కల్టీవేటర్లు, మిషన్లు, వ్యవసాయ యంత్రాలను ప్రతి గిరిజన, దళిత, బడుగుబలహీనవర్గాల ఇంటింటికి చేర్చుదామన్నారు. వ్యవసాయ యంత్రికరణ పరికరాలకు రైతు వేదికల్లోనే ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్లు జలగం సంపత్‌రావు, మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య,పీపీ అబ్దుల్‌నబీ, రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఫకీర్, బీష్మ,స్వరూపరవి, గుంటుక సోమయ్య, బాలక్రిష్ణ, ఉపసర్పంచ్‌లు వీరభద్రయ్య, నర్సయ్య, శివకుమార్, శ్రీనివాస్, ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ నాగరాజు, ఏఈఓలు వినేకర్, రాజీవ్, నాగరాజు, వినేకర్, రంజిత్, వసంత తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-గీసుగొండ

రైతును రాజు చెయ్యడమే కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామప ంచాయితీ కార్యాలయాన్ని ప్రారం భించి,తదుపరి రూ.45 లక్షల నష్ట పరిహారం చెక్‌లు, అనంతరం కొమ్మాల గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి కొమ్మాల, విశ్వనాథపురం, సూర్యతండా,నందనాయక్ తండా, దస్రుతండా గ్రామాలవారిగా 1729 మంది రైతులకు గాను రూ.1కోటి 45 లక్షల విలువైన చెక్కులు, 15వ డివిజన్ పరిధిలోని మోగిలిచేర్లలో రూ.3 కోట్లతో గ్రామంలో పలు అభివద్ధి పనుల శంకుస్థాపన చేసి తదుపరి పంట నష్టం కింద 608 మంది రైతులకు 42 లక్షల 61 వేల రూపాయలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, ఎంపీటీసీ గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజుకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



తొలి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికారని సిపిఐ ఎం కాశీబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గ జంక్షన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆధునిక పరిమాణానికి ఐలమ్మ నాంది పలికారని అన్నారు. ఒకవైపు నాటి దేశము రజాకార్ల పై పోరాడుతూనే మరోవైపు సాయుధ పోరాట యోధులకు అన్నం పెట్టి ఆదరించారని గుర్తు చేశారు. ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు తమ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అక్కెనపల్లి యాదగిరి, కాశిబుగ్గ ఏరియా నాయకులు వట్టి కల్పన, ఉమాదేవి, సుజాత, సమ్ము రకం సదానందం, ప్రమోద్, రామచంద్ర చారి, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారీ చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. నెక్కొండ హైస్కూల్ కూడలిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రజాకార్ల తరిమికొట్టడంలో ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలంటూ ఆమె సేవలను కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నేటి తరానికి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఐలమ్మ నిలిచిందన్నారు. అలంతరం శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు, స్వీట్లు సంఘం నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం పట్టణ నాయకులు రామారపు రాము, రామారపు భద్రయ్య, రామారపు విజయ్, రామారపు విజేందర్, బొడ్డుపల్లి రాజు, పైండ్ల కుమార్, రామారపు శ్రీమాన్‌నారాయణ, పొట్లపెల్లి వీరస్వామి, పైండ్ల సురేష్, ఆర్. సంతోష్, అజయ్, శ్రీశైలం, పి.రాజు, సాంబయ్య, రాజు, మహేష్, రోహిత్, దీపక్, రాహుల్, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కోర్టు క్లర్క్ మృతి

రైల్వే గేట్ స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని చింతలపల్లి రైల్వే గేటు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కోర్టు ఉద్యోగి పులి రవీందర్(32) ఆదివారం మతి చెందాడు. బంధువుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఉదయాన్నే కోర్టుకు వెళ్లి విధులకు హాజరై ప్రత్యేక పర్మిషన్ తీసుకొని తన స్వగ్రామమైన సంగెంకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా చింతలపల్లి సంగెం మధ్య ఉన్న రైల్వే గేటు సమీపంలో వేసిన స్పీడ్ బ్రేకర్ గమనించక పోవటంతో ద్విచక్ర అదుపుతప్పి సమీపంలో ఉన్న రైల్వే గేటును మృతుడు బలంగా ఢీకొనడంతో తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు అవడంతో అది గమనించిన ఇరుగుపొరుగువారు 108 వాహనంలో మృతుని సోదరుడు పులి రాజశేఖర్ వరంగల్లోని ఎంజీఎం కు తరలించగా, పరీక్షించిన డాక్టర్ మృతి చెందాడని తెలిపారు. మృతుని అన్న పులి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై భరత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో హనుమకొండ జిల్లా జడ్జి కృష్ణమూర్తి, సివిల్ జడ్జి చంద్రేశ్వరి దేవి, వరంగల్ హనుమకొండ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బుజ్జిబాబు, సూపరింటెంట్ జగన్నాథం, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలో అనుమానాస్పద స్థితిలో చెరువులో పడి వ్యక్తి మతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన మూడు స్వామి (33) అనుమా నస్పద స్థితిలో చెరువులో పడి మతి చెందాడు. మతుడి తండ్రి మూడు స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నగేష్ తెలిపారు. మతుడి భార్య అనారోగ్యంతో రెండు రోజుల క్రితం వారి తల్లిగారింటికి వెళ్ళగా ఆ రోజు రాత్రి నుండి తన కుమారుడు కనపడడం లేదని చుట్టుపక్కల వారిని బంధు మిత్రులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగా అతడి ఆచూకీ తెలియలేదు. ఆదివారం ఉదయం గ్రామ శివారులో పుల్లమ్మ కుంటలో మతి చెంది కనిపించినట్లు అదే గ్రామానికి చెందిన మూడు శ్రీను కుటుంబ సభ్యులకు తెలుపగా వెళ్లి చూసేసరికి కుంటలో తేలుతూ చనిపోయి ఉన్నాడని తెలిపారు. మతునికి భార్య జ్యోతి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మతుడికి ఎటువంటి గొడవలు లేవు అతను ఎలా చనిపోయాడో ఎవరైనా చంపి పడేసి ఉంటారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో నందిగామ రేలకుంట గ్రామాలలో ఇన్సూరెన్స్ కు సంబంధించి లక్షల విలువ చేసే ఇన్సూరెన్స్ లు చేసి ఇన్సూరెన్స్ కోసం వ్యక్తులను క్షీణింప చేసి మత్యువతకు పడేవిధంగా చేసేవారని గ్రామంలో పలువురు చర్చించు కుంటున్నారు. అదే తరహాలో ఈ మతి జరిగినట్లు చర్చలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టి మతికి కారకులైన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మతుడి తండ్రి కోరారు.

సమృద్ధిగా సాగునీటితో పల్లెలన్ని సస్యశ్యామలం: ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ నేతృత్వంలో సమృద్ధిగా పంటలకు నీరందడంతో పల్లెలన్ని సస్యశ్యామలమై సంపూర్ణంగా రైతన్నలకు పంటల దిగుబడి వస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్లవాడలో మాజీ ఎంపీపీ ఆవుల చెంద్రయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రమేష్‌ల రైస్ మిల్లును ఎమ్మెల్యే పెద్ది ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె సీమలన్ని పచ్చదనం, పంటలతో నిండిపోవడంతో గ్రామాల్లో కూలీలకు, చిరువ్యాపారులు, మిల్లులకు చేతినిండా పని దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ జలగం సంపత్‌రావు, సర్పంచ్ శ్రీలతప్రసాద్, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, సొసైటీ ఛైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, బాలక్రిష్ణ, శివకుమార్, రవి, రాజు, రాయిడి రవీందర్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, కిషన్, భాస్కర్, సూరయ్య, దుశ్యంత్‌రెడ్డి, నవీన్, శ్రీనివాస్, లక్‌పతి, వీరన్న,జయరాం, పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ

నవతెలంగాణ-నర్సంపేట

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించి నివాళ్లరించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయిధ పోరాటంలో వీరోచితంగా ప్రదర్శించి స్ఫూర్తిందించారన్నారు. మహిళ చైతన్యానికి నిదర్శమని విస్నూరు దొరల ఆగడాలను ఎదురించి నైజాం సర్కారు సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా పీడిత ప్రజలకు పక్షాణ ఐలమ్మ పోరాడినారని కొనియాడారు.ఆమె స్ఫూర్తితో నేటి పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, సింగారపు బాబు, జగన్నాధం, కార్తీక్, ఉదయగిరి నాగమణి, కలకోట అనిల్, బీ.లక్ష్మీ, మొలుగూరి రాజు, దాసరి నరేష్, ఐటిపాముల వెంకన్న, ఎండీ.పాషా, వీరన్న ప్రశాంత్,శృతి తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డివి నరేందర్ రావు వారితో ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాన్ని జారీ చేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఇన్చార్జిగా ఎడ్ల మురళి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించుటకు సహకరించిన రాష్ట్ర బాధ్యులకు నరేందర్ రావునాయికి కతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో సంఘ అభివద్ధికి పాటుపడతానని నాయి బ్రాహ్మల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు కాగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా మురళి నియామకం పట్ల మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సమ్మెట బిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ ,ఎడ్ల మల్లయ్య, జంపాల శ్రీనివాస్, సూత్ర సుధాకర్, ఎడ్ల కుమార్ తదితరులు అభినందించారు.

మండల ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీ అధ్యక్షునిగా నీల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురం బద్రీనాథ్, జిల్లా మహాసభ అధ్యక్షుడు గంధ శ్రీనివాస్ గుప్తా, జిల్లా కమిటీ సభ్యులు నీల శ్రీధర్ రావు, గంగిశెట్టి జీవన్ రావు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి నాగభూషణ్ కోశాధికారిగా మురికి మనోహర్ ఉపాధ్యక్షుడిగా దేవా సుదీర్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నల్లబెల్లి పట్టణ సంఘం అధ్యక్షునిగా మురికి రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా వెలగందుల పూర్ణచందర్, కోశాధికారిగా శివరాత్రి శ్రీనివాస్ ను, వాసవి యువజన సంఘం మండల అధ్యక్షునిగా రామిని సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దేవా నాగరాజు, కోశాధికారిగా మురికి అక్షితులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహకులు పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, నీల శ్రీనివాస్, పురం సతీష్, కిరణ్, శివప్రసాద్, గోవర్ధన్, శివకుమార్, సందీప్, వెంకటేష్, శ్రీకాంత్, నాగరాజు, రాజయ్య, కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్

రాజీపడ్డ కారు, బంకు యజమాని..డీజిల్ తీసేసి పెట్రోల్ ఫిల్లింగ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమారం శ్రీమాత ఫిల్లింగ్ స్టేషన్‌లో గోల్‌మాల్... హెచ్‌పీ పెట్రోల్ బంకులో పెట్రోల్‌కు బదులు డీజిల్ ఫిల్లింగ్... మోరాయించిన రూ.13 లక్షల కారు...అనే వార్త కథనంతో నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి బంకు, కారు యజమానులు రాజీ పడ్డారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య ఇరు వర్గాలను సమన్వయ పరిచి కారు రిపేరు చేయించి ఇరువురి నష్టం లేకుండా రాజీపడాలని కోరడంతో ఇరువర్గాలు రాజీ పడ్డారు. బంకు యజమాని వెంటనే కారులో పోసిన డీజిల్‌ను పూర్తిగా తొలగించి పెట్రోల్ ఫిల్లింగ్ చేసి కారు రిపేర్ చేయించి ఇవ్వడంతో కారు యజమాని రాజీ పడ్డాడు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య బంకు యజమానిని ఆదేశించారు. దీంతో కారు సమస్య సద్దుమణడంతో ఇరువర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖులు

నవతెలంగాణ-ఆత్మకూర్



రాష్ట్ర సర్పంచ్ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు, మాజీ ఎంపీటీసీ పర్వతగిరి మహేశ్వరి దంపతుల ముద్దుల కూతురు అద్వైత మొదటి పుట్టినరోజు వేడుకకు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు,కాకతీయ యూనివర్సిటీ జాక్ నేతలు హాజరై ఆశీర్వదించారు. ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో అద్వైత మొదటి పుట్టినరోజు వేడుకల్లో కాకతీయ యూనివర్సిటీ జాక్ నేతలు తిరుపతి యాదవ్, తీగల ప్రేమ్ సుందర్,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ టికెట్ అభ్యర్థి సుల్తి కిరణ్ గౌడ్, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు,ఎస్టి రాష్ట్ర జాక్ నాయకులు గుగులోతు రాజు నాయక్, దురిశెట్టి మధు,అన్వేష్ తో పాటు మండల ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నేతలు చిన్నారిని ఆశీర్వదించారు.

ఈనెల 12న కేయూ జేఏసీ జిల్లా బంద్

అఖిలపక్ష రాజకీయ పార్టీల మద్దతు

ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 12న జరిగే కేయూ విద్యార్థి జిల్లా బంద్‌కు అఖిల పక్ష రాజకీయ పార్టీల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కూలపాటి వెంకటనారాయణ అన్నారు.ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రో. కూరపాటి వెంకట నారాయణ గహము లో అఖిల పక్ష పార్టీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ప్రో. కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగినాయి అని ఆందోళన చేస్తున్న కాకతీయ యూనివర్సిటీ పరిశోధన విద్యార్థులను టాస్క్ ఫోర్సు పోలీస్ ల ద్వారా వేధింపులకు గురిచేయడం, అక్రమ కేసులు ఎ నమోదు చేయడం సభ్య సమాజం జీర్ణించుకోలేకపోతున్నదని హాస్టల్లను మూసివేసి విద్యార్థులను ఇంటికి పంపించి వేయడం తెలంగాణ మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు .విద్యాసంస్థలల్లో విద్యా వాతావరణం లేకుండా! చేసి విశ్వవిద్యాలయాలను పోలీసుల వశం చేయడం జరిగిందని మన ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు ఏనాడు జరగలేదని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆందోళన పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేస్తున్న వైనం. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు గమనిస్తున్నారని రాజకీయ ఒత్తిడీలకు లొంగి పోలీసులకు క్యాంపస్ ను ఒప్ప చెప్పడం దురదష్టకరమని అన్నారు .విద్యార్థులను అమానుషంగా రౌడీ షీటర్లను బాదినట్లు బాదడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లుతుందా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యవాదులు తెలంగాణ ఉద్యమకారులు ఉద్యోగులు నిరుద్యోగులు ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు ఈ బందులో పాల్గొనాలని సంపూర్ణంగా ఎఅమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాలు ఈనెల 12వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల(పాఠశాలలు కళాశాలలు విశ్వవిద్యాలయం), వ్యాపార సంస్థల బంధుకు పిలుపునిచ్చామని గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురి అవుతున్న పరిస్థితుల్లో అరాచక అవినీతి నిరంకుశ పాలన విద్యాసంస్థలను ధ్వంసం చేస్తున్నదని విద్యార్థులు ఈ బంధు పిలుపునిచ్చిన సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా అఖిలపక్ష ప్రెస్ మీట్ జరిపి విద్యార్థులు ఇచ్చే 12 సెప్టెంబర్, మంగళవారం) బందు పిలుపును విద్యాసంస్థలన్నీ పాటించాలని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు పిలుపును ఇస్తూ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.అన్ని పార్టీల సంపూర్ణ మద్దతూ విద్యార్థులకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రావు అమరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ -గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కన్నం సునిల్ , కుసుమ శ్యామ్ సుందర్ టి డి పి, వైయస్సార్సీపి -కౌటిల్ రెడ్డి , బి.ఎస్.పి సిటీ అధ్యక్షులు, వేల్పుల శంకర్, కోశాధికారి రామంచ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేవతల దీవెనలతోనే తెలంగాణ రాష్ట్ర పురోగతి: ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ముక్కోటి దేవతల దీవెనలతోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి ముందుకు సాగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ, రజకవాడ, హసన్‌పర్తి పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా దేవతమూర్తుల ఆలయాల్లో ఎమ్మెల్యే పోచమ్మ బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నియోజవర్గ ప్రజలను చల్లగా చూడాలని దీవించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహరాములు, పెద్దమ్మ శ్రీనివాస్, సారంగపాణి, వల్లాల శ్రీకాంత్‌గౌడ్, నలిగేటి అనిల్‌కుమార్, ఆరెపల్లి శ్రావణ్‌కుమార్, బోడ యుగందర్, మేకల యుగందర్, మాటేటి కుమారస్వామి, వేల్పుల రమేష్, అట్ల కర్ణాకర్, తదతరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధన తో ఉద్యమించాలి:ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయసాధనతో ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎంపీపీ మెతుకు తిరుప తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆమె వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్వీట్లు, పండ్ల పంపిణీ చేశారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు జాలిగపు అశోక్, జిల్లా నాయకులు రాయ రాకుల మొగిలి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, నాయకులు కొమ్ముల శివ, పొడిగట్టి గణేష్, రాజు, ప్రశాంత్, కొత్తపల్లి రవి, నడిగోట్టు సాంబయ్య, భానుచందర్, అఖిల్, అరవింద్, పాల్గొన్నారు. బిజెపి నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, నాయకులు మేకల సుమన్, బాసాని నవీన్, ఎర్ర రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. దళిత సంఘం నాయకులు అంకేశ్వరపు ఐలయ్య, దామెర రాజేందర్, మగ్గం సుమన్, మేరగుర్తి కర్ణాకర్, ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని శ్రీహరిహర రజక సహకార సంఘం అధ్యక్షుడు పోలెపల్లి సాంబయ్య అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ దేవన్నపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవన్నపేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి రాజు, మైకేల్, ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాగబెల్లి రమేష్, యాదవ సంఘం నాయకుడు దాసరి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు స్వర్గీయ చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కొనియాడారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హనుమకొండ లోని న్యూ శాయంపేట జంక్షన్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి వినయ్ భాస్కర్ నివాళులర్పించారు. ఈసందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.వీరనారి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయించారని, అధికారికంగా నిర్వహించడం మనందరికి గర్వ కారణం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ధీర వనిత ఆడబిడ్డ అయినా మగవారి కంటే ఎక్కువగా ధైర్య సాహసాలు ప్రదర్శించారని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని తెలిపారు. ఆ యోదురాలి వర్ధంతి సందర్భంగా హదయపూర్వకంగా నివాళులు అర్పిస్తున్నామని కుల వత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని చెప్పారు.ఐలమ్మ స్ఫూర్తితో, వారు చూపించిన బాటలో తెలంగాణ బిడ్డలందరూ రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కంకణ బద్దులు కావాలని కోరుకుంటున్నాను అన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, వెనుకబడిన తరగతుల ఉపసంచాలకులు రామ్ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, రజక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువత ఉపాధి రంగాలలో రాణించాలి: ఎమ్మెల్యే ఆరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుద్యోగ యువత ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి రంగాలలో రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 1వ డివిజన్ పరిధి ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ టైల్స్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందన్నారు. బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొంది ఉపాధి అవకాశాల ద్వారా తోటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందించి ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టైల్స్ షాపు యజమానులు దాడి సదానందం, మిర్యాల రాజ్‌కుమార్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, నరెడ్ల శ్రీధర్, నారాయణ నగర్ అధ్యక్షుడు వీసం రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వీసం సురెందర్‌రెడ్డి, నంది శ్రీనివాస్, మిర్యాల రాజుకుమార్, నలిగేటి అనిల్‌కుమార్, తోట కన్నయ్య, దేవెందర్‌గౌడ్, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో నేలరాలిన వామపక్ష నేత భూమయ్య

40 ఏళ్లుగా ఎం సీపీఐ (యూ) పార్టీలో సుదీర్ఘ ప్రయాణం

నవతెలంగాణ- శాయంపేట



కామ్రేడ్ ఓంకార్ బాటలో పయనిస్తూ 40 ఏండ్లుగా ఎంసిపిఐ (యు) పార్టీలో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అండగా నిలబడి, పెత్తందార్లకు వ్యతిరేకంగా పనిచేసిన ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పరికిరాల భూమయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ గుండెపోటుతో ఆదివారం కన్నుమూశారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన పరికిరాల లింగమ్మ - సమ్మయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. పెద్ద కుమారుడు పరికిరాల భూమయ్య ఐదేళ్ల వయసు చిన్నతనంలో ఉండగా తండ్రి సమ్మయ్య జన సంగ్ లో పనిచేస్తుండగా 50 ఏళ్ల క్రితం భూస్వాములు హత్య చేశారు. భూమయ్య చిన్నతనం నుండి కష్టాల కడలిలో కొనసాగుతూనే కామ్రేడ్ ఓంకార్ బాటలో ప్రయాణం సాగించాడు. భూమయ్య కూలి పని చేయడమే కాక, ఇస్త్రీ కొడుతూ రజక వత్తిని కొనసాగిస్తూ, కుటుంబానికి అండగా ఉంటూ, నిరుపేద ప్రజల పక్షాన తనదైన శైలిలో పెత్తందార్లకు వ్యతిరేకంగా పనిచేసేవారు. 40 ఏళ్ల పాటు ఎంసిపిఐ (యు) పార్టీలో సుదీర్ఘంగా పని చేశారు. ఎంపీటీసీగా గెలుపొందారు. ప్రస్తుతం పార్టీలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా భూమయ్య పనిచేస్తున్నారు. గత రెండేళ్ల క్రితం గుండెకు ఆపరేషన్ అయినప్పటికీ అనారోగ్యాన్ని పక్కనపెట్టి పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కార కోసం పరితపిస్తూ మండలంలోని సాధోనిపల్లి, కాట్రపల్లి, పత్తిపాక, నేరేడుపల్లె గ్రామాలలో సమగ్ర సర్వే చేసి స్థానిక తహసిల్దార్, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ఇండ్లు లేని నిరుపేదల జాబితాను అందించి వారి సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేశాడు. భూమయ్య ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన కుమారుడు ప్రదీప్ ఉద్యోగరీత్యా నాగపూర్ లో ఉంటుండగా భూమయ్యను విశ్రాంతి కోసం తన వెంట తీసుకెళ్లాడు. అక్కడే భూమయ్యకు జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేర్పించగా కిడ్నీ సమస్య తలెత్తగా చికిత్స పొందుతుండగానే ఆదివారం గుండె నొప్పితో మరణించాడు. భూమయ్యకు భార్య కనకలక్ష్మి, కుమారుడు ప్రదీప్, కుమార్తె శ్వేత కలరు. ఆయన మరణంతో నేరేడుపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

ఎంసీపీఐ (యూ) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పరికరాల భూమయ్య గుండెపోటుతో ఆదివారం నాగపూర్ లో మరణించారని, అతని భౌతిక కాయాన్ని స్వగ్రామం నేరేడు పల్లెకు తీసుకువచ్చి సోమవారం ఉదయం 10 గంటలకు అంత్రిమయాత్ర ప్రారంభించి 12 గంటలకు దహన సంస్కారాలు నిర్వహిస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి భూమయ్య అంతక్రియ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, ఘనంగా నివాళులర్పించాలని వారు పిలుపునిచ్చారు.

వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాటాలు



సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ

వీరనారి సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ పిలుపు ఇచ్చారు.ఆదివారం హంటర్ రోడ్డు లోని ఎం.ఆర్ భవన్ లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లపై పోరాడి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఐలమ్మను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ పండించిన ధాన్యం పంటను అక్కడి దొర గూండాలు బలవంతంగా లాక్కోవాలని చూసినప్పుడు ఈ పోరాటం సాయుధ రూపం తీసుకుందని, అయ్యా బాంచన్ నీ కాల్మొక్తా అని దొరల కింద బానిసలుగా బ్రతుకుతున్న తెలంగాణా రైతుల్లో పోరాటం చేయాలనే స్ఫూర్తిని రగిలించారని నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటానికి పిలుపునివ్వడంతో ఐలమ్మ నిజం, నవాబు దేశముఖ్ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తరిమికొట్టిన గొప్ప చరిత్ర ఆమెకే దక్కిందని కొనియాడారు. వారి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు నడుస్తున్న గూడిసెల పోరాటాల్లో మనందరం ముందుండలని, వాటిని సాధించుకోవడం కోసం ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిమండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, సాంబరాజు శ్వేతా, పోట్లపెల్లి రాజు, పల్లపు చామంతి, శివరాత్రి కర్నకర్, సముద్రాల అనిల్, రాజియా, శ్రీవాణి, పవన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ జీవితం

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరిస్తూ వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు. ఆదివారం రోజు హనుమకొండ రాంనగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ 60 గ్రామాలకు అధిపతిగా ఉన్న విసునూరు రామచంద్రారెడ్డి ఆగడాలను ఐలమ్మ ఎదిరించి నిజాం పాలన విముక్తి కోసం పాలకుర్తిలో మహాసభకు అంకురార్పణ చేశారు. ఐలమ్మ తను సాగు చేసుకున్న భూమిలో పండించిన ధాన్యాన్ని విసునూరు గుండాలను తీసుకోపోవాలని ప్రయత్నం చేస్తే ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులు అండతో భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో గుండాలను తరిమికొట్టారు. అనంతరం అనేక ఇబ్బందులు పెట్టిన ఐలమ్మ ధైర్య సహాసాలతో ఆ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి మాన ప్రాణాలకు రక్షణ లేని నాటి రోజుల్లో ఎర్రజెండా అండతో గొడ్డలి పట్టుకొని విసునూర్ దొరను గడగడలాడించిన ధీర నారి అయిలమ్మ అని కొనియాడారు ఈ ఉత్సాహంతోనే ప్రదర్శనలో పాల్గొన్న దొడ్డి కొమురయ్యను 1946 జులై 4న నిజాం సైనికులు, రజాకార్ మూకలు పొట్టన బెట్టుకున్నారు. ఆగ్రహించిన ప్రజలు భూస్వామి గడిమీద దాడి చేసారు. ప్రజల ఈ పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పంచిన పోరాటం అనేక గ్రామాలకు విస్తరించినందున భూస్వాములు హైదరాబాద్ పారిపోయారు. రాజు ముస్లిం. జమీందార్లు హిందువులు, రజాకార్లు ముస్లింలు, భూస్వాముల గడీలు. వారికి అడ్డాలుగా ఉండేవి ఇక్కడ దోపిడీకి, అణచివేతకు మతం అడ్డురాలేదు బాంచన్ అన్న చేతులతో బంధుకులు పట్టి భూస్వాములను నైజామును గడ గడలాడించిన మహత్తర పోరాటం అని ఆయన అన్నారు ఈ పోరాట స్ఫూర్తితో కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజా ఉద్యమాలను ఉధతం చేయాలని ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న మంద సంపత్ దొగ్గల తిరుపతి కాడబోయిన లింగయ్య నాయకులు కిషోర్, కుమారస్వామి, మల్లేశం, యాకయ్య ,సాంబయ్య, లింగమూర్తి, మల్లయ్య కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీ కుమారుడు కాళోజి రవికుమార్ మృతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ/హనుమకొండ

ప్రముఖ ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు కుమారుడు కాళోజి రవికుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో ములుగు రోడ్ లోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నము చనిపోయినారు వారికి భార్య కుమారుడు మనవళ్లు ఉన్నారు హనుమకొండ నక్కలగుట్ట లోని వారి నివాసంలో కాలోజి రవికుమార్ పార్థివదేహా న్ని సందర్శనార్థం ఉంచినారు సోమవారం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపినారు ప్రముఖులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-హన్మకొండ

వీర నారి సాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని రజక వృత్తిదారుల సంగము హన్మకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంగము హన్మకొండ మండల కార్యదర్శి పోట్లపెల్లి రాజు ఆధ్వర్యంలో న్యూశాయంపేట లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా కమిటీ సభ్యులు పొట్లపల్లి రాజు జిల్లపల్లి మానస సబిత చపాతి సంపత్ దేవేందర్ శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీసీఇఎంసీ మెంబర్‌గా నమిండ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్‌గా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్‌ను నియమిస్తూ కాంగ్రెస్ అదిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నమిండ్ల శ్రీనివాస్ స్వగృహంలో ఆయనను పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామంచ దయాకర్, బీసీ సెల్ మండల చైర్మెన్ నక్క రవియాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొడారి మహిపాల్‌రెడ్డి, హసన్‌పర్తి మండల ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుక్కముడి కుమార్ తదితరులున్నారు.

కాలనీల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాలనీల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం రజకకాలనీలో ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోక ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులను సమన్వయం చేసి రోడ్డు వెడల్పుకు సహకరించిన కాలనీ వాసులకు ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, పిట్టల కుమారస్వామి, వల్లాల యాదగిరిలు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధుల మంజూరి చేయించి సత్వర పనుల ప్రారంభానికి సహకరించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో మిగిలి ఉన్న ఇరుకురోడ్డు నిర్మాణంలో ఆయా కాలనీ ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, సెట్ బ్యాక్ కానీ కాలనీవాసులు తమ ఇండ్లను సెట్ బ్యాక్ చేసి నిర్మించుకొని సీసీ రోడ్డు నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కాలనీవాసులు మాటేటి కుమారస్వామి, దాసరి రత్నాకర్, కొమురక్క, ఆడెపు రమేష్, మౌటం సత్యం, మాటేటి విష్ణు, మాటేటి ముత్యాలమ్మ, సాదుల రవీందర్, వల్లాల రవీందర్, పోరండ్ల సుధాకర్, పోరండ్ల సాంబయ్య, పోరండ్ల నరేష్, పోరండ్ల సారంగపాణి, వెంగలదాసు రమేష్, వెంగలదాస్ సాంబయ్య, పోరండ్ల రంగయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ దివ్యరాణి రాజునాయక్, ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, ఏఈ అజీజ్‌ఖాన్‌లు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. రూ.4.99 లక్షల సీడీఎఫ్ నిధులతో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రొసిడింగ్ కాపీని అందజేసి సహకరించినందుకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జనగాని సుమన్, డైరెక్టర్‌లు శంకర్, శంకరయ్య, ఉపాధ్యక్షుడు పరమేశ్వర్, రాజు, మల్లయ్య, ఓదేలు, సాంబరాజు, సుదాకర్, సదానందం, రాజయ్య రాజశేఖర్, కుమార్, రణదీర్, నవీన్, శ్రీనివాస్ తితరులు పాల్గొన్నారు.

నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ చెందిన పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు విద్యార్థులు బోధించిన పాఠశాల కరస్పాండెంట్ మామిడి శరత్ బాబు, ఉపాధ్యాయులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు తో పాటు మరణించిన తోటి మిత్రులు తట్ల మహేందర్, దుంపల లక్ష్మి లకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు ఎండి ఉస్మాన్, కష్ణంరాజు, కొమ్మాలు, వెంకటరెడ్డి, రాజేందర్, మొగిలి, రమేష్, హసీనాలను శాలువాలతో, మెమెంటులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, పాఠశాల కరస్పాండెంట్ మామిడి పద్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పాండవుల గుట్టలను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలను ఆదివారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ అలం, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ఎస్పి మానవ్ వర్మ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆయనవెంట ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పగిడిపల్లి గ్రామానికి చెందిన పురాణం భవాని (40) శనివారం ఆసిరెడ్డిపల్లి గ్రామ చలివాగులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయింది. స్థానిక పోలీసులు గ్రామస్తులు వాగులో ఎంత వెతికినా వ్యక్తి ఆచూకీ దొరకకపోగా ఆదివారం పోలీసు డిజాస్టర్ రెస్పాన్స్ టీం సభ్యులు చలివాగులో గాలింపు చర్యలు చేపట్టగా భవాని మృతదేహం దేహం లభ్యమైందని ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, సంపత్ కుమార్, డిజాస్టర్ రెస్పాన్స్ టీం సిబ్బంది తిరుపతి, సంజీవ్, రాజ్ కుమార్, అనిల్, చంటి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన పోలీసులు



నవతెలంగాణ-రేగొండ

రేగొండ నుండి పరకాల వైపు వెళ్ళు ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆదివారం రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. రేగొండ ఎస్సైతో పాటు పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

నాగజ్యోతిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం

బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

నవతెలంగాణ -తాడ్వాయి

వనదేవతల ఆశీస్సులతోని వచ్చే ఎన్నికలలో భారతీయ రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ఆదివారం అయన నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు పసుపు, కుంకుమ చీరె , సారే, పూలు,పండ్లు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించారు. పూజారులు దేవాదాయ శాఖ అధికారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలతోనే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం100 సీట్ల తోని గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇస్తామని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గత ప్రభుత్వాల కంటే తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే అభ్యర్థి బాడె నాగజ్యోతి,జెడ్పి ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, గొంది వాణిశ్రీ,ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య,మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య,పూజరుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,కాక వెంకటేశ్వర్లు,సిద్దబోయిన అరుణ్ కుమార్,మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు,బండారు చంద్రయ్య,జాగ్రుతి జిల్లా అద్యక్షులు పుర్రి స్వరూప రాజశ్రీ ,జిసిసి డైరెక్టర్ పోలిసం పురుషోత్తం,ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్,ఉపాధ్యక్షులు దేగల సలేందర్, సర్పంచులు ఈసం రామ్మూర్తి, శివరాజ్,గుర్రం సమ్మిరెడ్డి రామ, ఉపాధ్యక్షుడు చల్ల రజనీకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూసల కులస్తులంతా ఐక్యంగా ఉండాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్ కిరణ్

పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పూసల కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పసునూటి రాజ్ కిరణ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కులస్తులతో సమావేశం నిర్వహించి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులస్తులంతా ఐకంగా ఉంటేనే ఏదైనా సాధించుకోవచ్చు అన్నారు. సంఘం బలోపేతానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పూసల సంఘం భవనానికి స్థానిక ఎమ్మెల్యే గౌరవ శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి గారిని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే స్థలాన్ని కేటాయించడంతోపాటు భవన నిర్మాణానికి కూడా తోడ్పాటును అందిస్తామని స్వయంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అందుకు కులస్తుల అందరి పక్షాన ఎమ్మెల్యేకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ.. కులస్తులందరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ముదురకోళ్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులుగా ముదురకోళ్ల నాగులు, ఉపాధ్యక్షులుగా పసులోటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పసులోటి రాము,కోశాధికారి ఆవుల రవి,సలహాదారుగా చిర్ల యాదగిరి, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, రమ, పూసల కులస్తులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని విద్యా శాఖ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలో భాగంగా ఏడో రోజు ఆదివారం గట్టమ్మ దేవాలయానికి ర్యాలీగా వెళ్లి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపాలని కోరారు. ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కోశాధికారి కుమార్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే 10 లక్షల జీవిత భీమా, 5 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, తిరుపతి, సాంబయ్య, దేవేందర్, అనిత, తిరుమల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

దళితుల, బహుజనుల కోసం పుట్ట మధు కృషి

నవతెలంగాణ-మల్హర్‌రావు

దళితులు, బహుజనుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నది పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు అని బీఆర్ఎస్ మండల అధికారప్రతినిధి,కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ చేయని అభివద్ధి పుట్ట ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు.సీఎం కెసిఆర్ తల పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక బట్టకాల్చి మీద వేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బూడిద మల్లేష్, తాండ్ర మల్లేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్నాం



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం మండలం లోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానన్నారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన వారు కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు నేడు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేశారని అన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని అఆన్నరు. ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ , దళితులకు 3ఎకరాల భూమి ఇస్తా, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫీ, ఫీజ్ రీ యింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు పార్టీల నుంచి 50 కుటుంబాల నుంచి 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, పస్ర గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పంగ శ్రీను,యనమద్దిని శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

యూనిస్ కుటుంబానికి పరామర్శ

మంగపేట : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి యూనిస్ సతీమణి మారబునిషా ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క యూనిస్ ను పరామర్శించారు. అనంతరం మారబునిషా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రేస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ పోరాట ఫలితమే ఏరియర్స్ చెల్లింపు

ప్రభుత్వ బకాయిలను వెంటనే చెల్లించాలి

బీఎంఎస్ నాయకుల అప్పాని శ్రీనివాస్



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) వ్యూహాత్మక పోరాట ఫలితమే సింగరేణి యాజమాన్యం ఏరియర్స్ చెల్లింపు అని ఆ సంఘం భూపాల పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోల్ ఇండియా మాదిరిగా ఎన్ సి డబ్ల్యూఎ-11 వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ ఆగసు జీతంతో చెల్లించాలని కొత్త జాతీయ బొగ్గగనుల ఇన్‌చార్జి కాపు లక్ష్మారెడ్డి, జేబీసీసీఐ సభ్యులు బొగ్గుగనుల శాఖ మంత్రిని ప్రత్యేకంగా బీఎంఎస్ జాతీయ నాయకత్వం డిమాండ్ చేయడంతో వెంటనే కోల్ ఇండియా చైర్మెన్‌తో మాట్లాడి ఒప్పించడం మూలంగా కోల్ ఇండియా కార్మికులకు వేజ్ బోర్డు ఏరియర్స్ ఈ నెల 3 న చెల్లించారన్నారు. ఇది బీఎంఎస్ కృషి ఫలితమని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు కూడా వెంటనే కోల్ ఇండియా కార్మికులతో పాటు 11 వ వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లించాలని ఆందోళనలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మే 20న కోల్ కతా లో జరిగిన ఒప్పందం లో కోల్ ఇండియా మాదిరిగా ఆగస్టు నెల జీతంతో సెప్టెంబరు 3న చెల్లిస్తున్న విధంగా సింగరేణి కార్మికులకు 23 నెలల ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారన్నారు. సింగరేణిలో మేమే... మా పోరాటంతో మాత్రమే ఏరియర్స్ సాధించామని పెడబొబ్బలు పెడుతున్న ప్రాతినిధ్య సంఘం , సింగరేణిలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టీబీజీకేఎస్ నాయకత్వం యాజమాన్యం వద్ద పైరవీలు తప్ప, కార్మిక సమస్యలపై నోరుమెదపలేదన్నారు. వారు ఏరియర్స్ సాదించారంటే నమ్మసఖ్యమా అని కార్మికులే ఆలోచించాలన్నారు. ప్రతీ సంవత్సరం వేల కోట్లు లాభాలు గడిస్తున్న సంస్థ కార్మికులకు చెల్లించాల్సిన కేవలం 1726 కోట్లు ఒకే దఫాలో ఏరియర్స్ చెల్లించడంలో ఉన్న ఇబ్బంది ఏమిటో కార్మికులకు తెలపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో, జెన్కో లు 24, 730 కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లించకపోవడం వల్లనే సింగరేణి సంస్థ ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నదని ఆరోపించారు. సంస్థ సీఎండి కూడా బకాయిలు వసూలు చేయడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు 2022-2023 లో వచ్చిన లాభాలను కూడా వెంటనే 35 శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు వెలబోయిన సుజెందర్, బ్రాంచి కార్యదర్శి కొండపాక సాంబయ్య, నర్సింగరావు ,పంద్రాల మల్లేష్,గట్ల మల్లారెడ్డి, కడారి శంకర్, రఘుపతి రెడ్డి , పిట్ కార్యదర్శులు ఓరం లక్ష్మణ్ ,పని రమేష్, ఎండి యూసుఫ్, దామోదర్ రావు ,అల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ

ములుగు జిల్లా ఇన్‌చార్జి గుగ్గిళ్ళ వీరయ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై అఖిలభాక్షాన్ని ఢిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జి గుగ్గిల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మారి లక్ష్మణ్ బాబు కి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధతకై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వీరయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడిన నాటి నుండి తెలంగాణ ఉద్యమం ఆపదలో ఉన్న ప్రతి సందర్భం లోనూ కేసీఆర్‌కు ఎమ్మార్పీఎస్‌అండగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగిల్ లార్జెస్ట్ క్యాస్ట్‌గా ఎస్సీల జనాభా దాదాపు 13 శాతం కు పైగా ఉందన్నారు. వారి ఎస్సీ వర్గీకరణ పట్ల ముఖ్యమంత్రి ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఐదేండ్లు అవుతోందన్నారు. ఈ విషయంలో నేటికీ నిర్లక్ష్యం గానే ఉన్నారన్నారు. సెప్టెంబర్ 18 నుండి 22వ తేదీ వరకు అత్యవసర పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ విషయంలో హామీలు నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ములుగు జిల్లా సమన్వయకర్త నెమలి నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ మాదిగమాదిగ మహిళా సమాఖ్య ములుగు జిల్లా ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగమాదిగ కళా మండలి ములుగు జిల్లా ఇన్చార్జి కల్లెపెల్లి రమేష్ మాదిగగుగ్గిళ్ళ సురేష్ మాదిగకర్నే గోపి మాదిగతోకల రాంబాబుఎనగందుల మొగిలి మాదిగ కోకిల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా బట్టు విజయ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా బట్టు విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ్ తెలిపారు. ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బట్టు విజయ్ కుమార్ గత 14 సంవత్సరాలుగా మందకృష్ణ నాయకత్వంలో ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షునిగా, ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ మందకష్ణ మాదిగ ఎలాంటి పిలుపునిచ్చిన సమర్థవంతంగా పనిచేసినందుకు గాను బాధ్యతలు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు బట్టు విజయ్ కుమార్ ని జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా బట్టు విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా నియమించినందుకు జాతి కోసం సమాజం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రేవంత్ రెడ్డి, సీతక్కను విమర్శించే స్థాయి సతీష్‌రెడ్డికి లేదు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మకంటి రమేష్



నవతెలంగాణ- ములుగు

రేవంత్ రెడ్డిని, సీతక్కను విమర్శించే స్థాయి అర్హత రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డికి లేదని, మహిళలు ధరించే చీరల విలువల పై మాట్లాడే వారిని మహిళా లోకం చీదరించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మకంటి రమేష్ అన్నారు. ఆదివారం నవతెలంగాణతో రమేష్ మాట్లాడుతూ సతీష్ రెడ్డి మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే ముందు అతను ఎక్కడి నుండి వచ్చాడో మర్చిపోవద్దన్నారు. తెలంగాణ వ్యతిరేకులకు పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారన్నారు. సీతక్క దగ్గర 500 కోట్ల రూపాయలు ఉన్నాయని కారుకూతలు కుయాడం కాదని, 500 కోట్లు ఉన్నాయని నిరూపించక పోతే ఊరుకునేది లేదని, రెడ్కో చైర్మన్ పై పరువ నష్ట దావా వేస్తామని హెచ్చరించారు. సతీష్‌రెడ్డి స్వంత ఉరులోనే సగం మందికి తెలియడని, ఆయన మాట్లాడితే ప్రజలు ఎట్లా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతు ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నాయకురాలి పై కక్ష సాధింపునకు పాలుపడుతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెపుతారన్నారు. సతీష్ రెడ్డి ఇప్పటికైనా తీరు మార్చుకోకుంటే నిరంకుశ పాలనకు చరమగీతం పడటం ఖాయమన్నారు. ఆయన పతనం ములుగు నుండే మొదలు కాబోతుందన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని ప్రలోభాలు పెట్టినా సీతక్క గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



నాగులమ్మ ఆలయంలో సామ కొత్తల పండగ

నవతెలంగాణ-మంగపేట

మంగపేట మండలం వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధి లక్ష్మీ నరసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఆదివాసి పూజారులు సామ కొత్తల పండుగను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఆదివాసీ పూజారులు వడ్డేలు గోదావరి జలాలతో అమ్మవారికి సంబంధించిన గజ్జెలను ,మువ్వలను, జెండాలను, అడారాలను శుద్ధిచేసి పసుపు కుంకుమలతో అమ్మవారిని అలంకరిస్తారు. అనంతరం కొత్తగా పండిన లేదా పొట్ట దశలో ఉన్న చిరుధాన్యాలకు సంబంధించిన కొర్రలు సామలు జొన్నలు కంకవడ్లు బెల్లం కలిపి పాయసం తయారు చేసి ప్రధాన పూజారి బాడిశ రామకష్ణ స్వామి ఇంటి నుండి డోలి వాయిద్యాల నడుమ తీసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. పొట్ట దశలో ఉన్న చిరుధాన్యాలకు సంబంధించిన మండలతో ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగులమ్మ అమ్మవారికి సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గడికమారాజు ఎర్రమ్మ మారెమ్మలకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్ ,పూజారులు సోడి సత్యం కుర్సం పుల్లయ్య, మడకం రమేష్ ,వడ్డెలు మడకం రాజేశ్వరరావు, మడకం లక్ష్మయ్య , ఈసం సమ్మక్క,కట్టం సమ్మక్క,కట్టం నాగరాజు ,కారం రాజేష్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కుల పెద్దలు విష్ణుమూర్తి బొగ్గుల కష్ణమూర్తి, బాడిశ శ్రవణ్ కొర్స సమ్మక్క మహిళలు పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని పూజలు చేశారు.

కొత్తల పండుగకు సెలవు ప్రకటించాలి

: ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు ఆదినారాయణ

ఆదివాసీలు అనాదిగా జరుపుకుంటున్న కొత్తల పండుగ నాడు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసీ సేన మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసీల ఇంటి ఇలవేల్పులను కొలుస్తూ ఉత్తెర కార్తె లో కొత్తల పండుగ జరుపుకుంటారని పేర్కొనారు. ఆదివాసీలు సాంపర్దాయంగా జరుపుకునే కొత్తల పండుగ నాడు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు.

టీ-కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించింది.మేనిపిస్టో కమిటీ చైర్మన్ గా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును, వైస్ చైర్మన్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించారు. సభ్యులుగా దామోదర నరసింహ,పొన్నాల లక్ష్మయ్య,రమేష్ ముదిరాజ్ తదితర 24 మందిని నియమించారు. ఎక్స్ అఫిషియో మెంబర్లు గా పిసిసి ప్రెసిడెంట్, సీఎల్పీ లీడర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ,ఓబీసీ డిపార్ట్ మెంట్లు ఉంటాయని ఏఐసిసి వెల్లడించింది.శ్రీధర్ బాబు నియామకం పట్ల స్థానిక ఎంపిపి మల్హర్ రావు, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి తోపాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అలాగే తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబునియమాకం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ప్రజల నాడికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను రూపొందించేందుకు శ్రీధర్ బాబు కీలకం కానున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించిన నాయకుడికి దక్కిన అరుదైన గౌరవం అన్నారు.

విధ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం మద్దులపల్లి గ్రామాలలోఆదివారం వివిధ శుభకార్యాల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మద్దులపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభిమాని గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజాబాబు, అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య, రమాదేవి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు బందుల సత్యమ్మ, కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్, అశోక్ బాపు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ స్పాట్ అడ్మిషన్‌లకు

దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్ రాజు

నవతెలంగాణ -మహాముత్తారం

దొబ్బల్ పాడ్ మోడల్ జూనియర్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాముత్తారం మండల పరిధి దొబ్బలపాడ్ ప్రభుత్వ తెలంగాణ స్టేట్ మోడల్ జూనియర్ కాలేజ్ లో నేడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూప్‌లలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులు నేరుగా సంప్రదించి మోడల్ జూనియర్ కాలేజ్ లో అడ్మిషన్ పొందొచ్చని ప్రిన్సిపాల్ రాజు తెలిపారు.

నేడు డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం

ఎంపీపీ బి రాణీబాయి రామారావు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రిలో నేడు(సోమవారం) ఉదయం 11 గంటలకు డయాలసిస్ కేంద్రాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేస్తారని ఎంపీపీ బి రాణీబాయి రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం మండల కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాధిముభారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొంటారని అన్నారు. మండలంలోని 40 మందికి కళ్యాణలక్ష్మీ, షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి : జయరాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

గృహలక్ష్మి పథకానికి దరకాస్తూ చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 11న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టబోయే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మందళాశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పథకాలు కొద్దీ మందికి మాత్రమే అందుతున్నాయని అధిక సంఖ్యాకులైన పేదలకు అందడం లేదని వాపోయారు. గహాలక్ష్మి పథకం కూడా కొద్ది మందికి అందించి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందని అన్నారు. పేదలందరికి గృహాలక్ష్మి అందాలనే సంకల్పంతో కాంగ్రెస్ చేపడుతున్న ఈ ధర్నాలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జయరాంరెడ్డి కోరారు.

నూతన జీపీ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలోని నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి రూ.20 లక్షలతో నూతన జీపీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఫిబ్రవరి 2023లో శిలాఫలకం ఆవిష్కరించి వదిలేశారని, వెంటనే పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆదివారం రాజేందర్ పరిశీలించి మాట్లాడారు. సుమారు 8 నెలలు గడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభించలేదని అన్నారు. పాలకులు స్పందించి వెటనే పనులు ప్రారంభించాలని కోరారు.

ఏఐసీసీ స్ట్రాటజీ కమిటీ సభ్యులుగా సింగపురం ఇందిర

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నియమితులైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎంపీ కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన కమిటీలో సభ్యులుగా నియామకం పట్ల పార్టీ నాయకత్వానికి ఇందిర కృతజ్ఞతలు తెలిపారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-దేవరుప్పుల



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు అమరులైనట్టు చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చాకలి వర్ధంతి సందర్భంగా 10వ తేదీ నుండి 17 వరకు అమరవీరుల సంస్మరణ వారో త్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వారోత్సవాలు మతోన్మాది పార్టీలకు చెంపపెట్టు, బావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. పాలకుర్తి ఐలమ్మ సభ అనంతరం పార్టీ జనగామ జిల్లా కార్యకర్తలతో బైక్ ర్యాలీగా మండలంలోని ధర్మపురానికి ఆదివారం వచ్చారు . గ్రామంలో దర్గ్యానాయక్‌ను పరామర్శించి శాలువ కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యమంలో పాల్గొన్న అంశాలపై చర్చించారు. ఠానూనాయక్ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కామారెడ్డి గూడెం గ్రామంలోని షేక్ బందగీ స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో పదవులు రాలేదని నిరాశతో ఉండే వారు ఒక్కసారి 106 సంవత్సరాలు నిండిన దర్గ్యానాయక్ పోరాట స్ఫూర్తి చూసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . నాటి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతలకు అంకిత భావంతో పని చేశారని, అందుకే నేటికీ పార్టీ కొనసాగుందని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యండి అబ్బాస్ , జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్, రాయపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బుక్య చందునాయక్,జోగు ప్రకాష్, చుంచు విజేందర్, పొదల నాగరాజు, మండల నాయకులు పయ్యావుల బిక్షపతి, బస్వ రామచంద్రు, బత్తిని వెంకన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలు ఉధృతం చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఐలమ్మ 38వ వర్ధంతితో పాటు తెలంగాణ రైతాంగ సైదా పోరాట వారోత్సవాల్లో పాల్గొన్న అబ్బాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణలో చేపట్టిన పోరాటాలకు ప్రజా ఉద్యమాలకు ఆద్యం పోసిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ అగ్గి కనికలా పని చేసిందని తెలిపారు. ఐలమ్మ భూ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా.. : మోకుకనకారెడ్డి

పేదలు చేస్తున్న పోరాటాలకు ఎర్రజెండా అండగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల వేడుకల్లో కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిందని అన్నారు. పేదల భూములను కాపాడాల్సిన పాలకులు వందలాది ఎకరాలను కబ్జా చేసుకుంటున్నారని తెలిపారు. లింగాలగణపురం మండలంలో 800మంది గుడిసెలు వేసుకుంటే ఏ ఒక్కరికి పట్టా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. గుడిసెలను తొలగించేందుకు అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బచ్చన్నపేట మండలంలో మాజీ ఎంపీడీవో హత్య వెనుక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో కేంద్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రాక్షస పాలనలను అంతమొందించేందుకు ప్రజలు కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ చేయూత

నవతెలంగాణ-దేవరుప్పుల

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పెద్దమదూరు గ్రామానికి చెందిన సామాజిక యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అండగా నిలుస్తూ చేయూతనిస్తున్నాడు. ఆదివారం మండలంలోని పెద్దమాడూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గోకారపు యాదమ్మ-యాదయ్య దంపతుల కూతురు సునీత వివాహం జరిగింది. శ్రీకాంత్ గౌడ్ పాల్గొని గ్రామ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందన్నారు. అనంతరం పుస్తె మట్టెలు అందజేసినందుకు వధువు తల్లిదండ్రులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు చంద్రగిరి సంపత్, బోరేం నరేందర్ రెడ్డి, మానుపాటి ఉపేందర్, గోరుపెల్లి సంపత్ రెడ్డి, జోగు మహేందర్, జోగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దశమంత్‌రెడ్డి చేయూత

నవతెలంగాణ - నర్మెట్ట



గండిరామారాంలో బీజేపీ కార్యకర్త పండుగ సురేష్ తండ్రి కొమురయ్య కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి సహకారంతో50 కిలోల బియ్యాన్ని మండల బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు చెవుల రాజు, హనుమంతపూర్ బూత్ అధ్యక్షుడు ఇట్టబోయిన రాజు మెతుకు సిద్ధులు, గద్ద రమేష్, సుధాకర్, పెల్లి శివ, తప్పుడు కొమురయ్య, చెవుల అంజయ్య, పేరబోయిన రాజకుమార్, జినుక వెంకటయ్య, సాయబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని పాకాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండ్రాతి సోమయ్య తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆమె భౌతికకాయంపై పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఓదార్చారు. సోమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జిల్లా నాయకులు సోమనర్సయ్య. కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, బీసీ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆగయ్య దరాఖాస్తు

నవతెలంగాణ- లింగాలఘనపురం

ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం ఆశావాహుల నుండి బీజేపీ దరఖాస్తు స్వీకరణలో భాగంగా బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి ఆగయ్య ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

కేబీఆర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట గ్రామంలోని షాలేము ప్రార్థన మందిరం(చర్చ్)కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకట్ రెడ్డి రూ. 50000 పాస్టర్ సాల్మన్‌కు విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారి, రైతుబంధు కోఆర్డినేటర్ బొమ్మెన అంజనేయులు గౌడ్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ లక్కిరెడ్డి చంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జిల్లెల రాజిరెడ్డి, కోడూరి శ్రీనివాస్, జల్లి సమ్మయ్య, లక్కిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కర్రె నరసయ్య కర్రె శీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెరిక సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం బచ్చన్నపేట అధ్యక్షులు మంచాల వెంకటయ్య, ఉపాధ్యక్షులు దాచేపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి సందెల బాల సిద్ధులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, బోడ కుంటి మల్లయ్య, సందెల సత్యనారాయణ, బోసాని బాలరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ముదిరాజులు భక్తి శ్రద్ధల తో ఆదివారం పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక మంలో మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి బోనమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు జంగిడి కుమార్, పిట్టల కిష్టయ్య, గొంగిడి కష్ణమూర్తి, పిట్టల బాలకష్ణ, నరేష్, నీల కర్ణాకర్, బాపురాజు, జొన్నల యాదగిరి, రాజు, లింగం, పిట్టల రవి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను

రెగ్యులర్ చేయాలి

అర్ధనగ్న ప్రదర్శనలతో నిరసనలు

నవతెలంగాణ-జనగామ

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం ఏడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏండ్ల తరబడి విద్యాశాఖలో పెట్టి చాకిరి చేస్తున్న ప్రభుత్వ నేటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజులుగా వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయాలకు తాళాలు పడ్డ, ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియ, విద్యా వ్యవస్థలో పనులు సకాలంలో కాకపోవడంతో ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉద్యోగులు పనిభారంతో అనారోగ్యం పాలవుతున్నారని, ఉన్నత విద్యావంతులు అయి ఉండి అన్ని అర్హతలు కలిగినప్పటికీ నేటికీ కనీస వేతనాలు లేకుండా సంవత్సరాలుగా రాత్రింబగళ్లు కష్టపడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం నేడు సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్లపైకి రావాల్సి వచ్చిందన్నారు. ఇతర శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లే విద్యా శాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను సైతం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఉద్యోగస్తుల కుటుంబాల్లో ఏ ఒక్కరు అనారోగ్యం పాలైన హాస్పిటల్ కు చెల్లించే బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇస్తున్న వేతనాలు వారి పనిలో భాగంగా తిరిగే మోటార్ సైకిల్ పెట్రోల్ సైతం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా అహర్నిశలు కష్టి కష్టి చేస్తూ రాత్రింబగళ్లు కష్టపడుతున్న ఉద్యోగులందరికీ వెంటనే కనీస వేతన స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో చాలీ చాలని వేతనాలు తీసుకుని శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు బైరగోని దయాకర్ గౌడ్, రొయ్యల రాజు గోలి రవీందర్ రెడ్డి, మార్గం నరసింహులు, బుర్ర యకస్వామి, ఉమాపతి, యానానందం, సురేష్ , శ్రీనివాస్, రమేష్,అంకం లక్ష్మి, పుష్పలత, హరిత, రమాదేవి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రామదేవతల పండుగలు

పాల్గొన్న జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

నాగారం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి విగ్రహ పునర్ ప్రతిష్ఠ కార్యక్రమం, బండ్లగూడెం గ్రామంలో దుర్గమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్ మనవుడి పుట్టిన రోజు వేడుకలకు ఆయన హాజరయ్యారు. జిల్లా నేత బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు ఉప్పల మధు . మొటే వీరాస్వామి , నాగారం సర్పంచ్ బోట్ల భాస్కర్, బండ్ల గూడెం సీనియర్ నాయకులు కాటం కుమార్, బండ్ల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మోటే వీరాస్వామి, ఎడ్ల రాజు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు , బుషిగంపల ఆంజనేయులు, నాగారం ఉప సర్పంచ్ గుడిపాటి సత్య నారాయణ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో రాజకీయం చేయడం హాస్యాస్పదం

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పాలకుర్తి



ఆలయాల్లో రాజకీయం చేయడం హాస్యాస్పదమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ఆదివారం మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డితో కలిసి మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 40 ఏండ్ల రాజకీయ జీవితంలో దిగజారుడు రాజకీయాలను ఎన్నడూ చూడలేదని అన్నారు. విమర్శలు చేయదలచుకుంటే బయట చేయాలి తప్ప ఆలయాల్లో కాదని హితబోధ చేశారు. వల్మిడి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో కృషి చేస్తున్నామని, ఆలయాన్ని దేశంలోనే ఆదర్శంగా ఉండే విధంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎనిమిది కోట్లు మాత్రమే ఖర్చయ్యాయని, మరో 10 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట పై వేద పండితులను, అర్చకులను నిందించడం సబబు కాదన్నారు. సీతారామచంద్రస్వామికి అయోధ్యలో ఒక చరిత్ర, భద్రాద్రిలో మరోచరిత్ర, ఆ రెండిటికి కలిపి వల్మీడిలో చరిత్ర భిన్నంగా ఉందని అన్నారు. ఇటీవలే ధ్వజశాస్తంభం విరగడం పట్ల రాజకీయం చేయడం తగదన్నారు. అనుభవమున్న వేద పండితులతో సీతారామచంద్రస్వామి విగ్రహాలను పునర్ ప్రతిష్ఠించారని విగ్రహాల ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. చెప్పులు వేసుకుని బోనం ఎత్తడం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ఖండించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వల్మిడి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మంత్రి దయాకర్ రావు భూమి పూజ చేశారు. ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని మన్‌పహాడ్ గ్రామానికి చెందిన వేల్పుల నాగయ్య, దూదిమెట్ల సోమయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో ఆదివారం చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్,గ్రామ సర్పంచ్ వర్రే మధు, మండల నాయకులు ఏల సోమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సీఎం కేసీఆర్ పాలన

ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ కాశ్య విగ్రహానికి మంత్రి ఎర్రబెల్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించుకున్నారని తెలిపారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ ప్రకటించడం అభినందనీయమన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన ధీరనారి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయసాధనకు కృషి

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ రైతాంగం సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐలమ్మ పోరాటం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, సర్పంచ్ మనోహర్, ఎదునూరి వీరన్న మండల రజక సంఘం అధ్యక్షుడు దికొండ రాజు, ఎడ్ల రాజు, కారంపూడి చంద్రం, మోటే వీరాస్వామి, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, గోపాలదాసు ఉపేందర్, గంగాధర్, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను నర్మెట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య, ప్రజ్ఞాపురం చంద్రయ్య, ప్రజ్ఞాపురం మల్లయ్య ప్రజ్ఞాపురం నర్సింలు, ప్రజ్ఞాపురం పాపయ్య, ప్రజ్ఞాపురం శ్రీనివాస్ ప్రజ్ఞాపురం శ్రీధర్, ప్రజ్ఞాపురం రాజేష్, ప్రజ్ఞాపురం కర్ణాకర్, ప్రజ్ఞాపురం మల్లేష్ ప్రజ్ఞాపురం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : భూమి, భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరుల స్థూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. రజక సంఘం నాయకులు రాపోలు వెంకన్న, పొలాస సోమవాళ్ళు, మహేష్, సోమన్న, ఉపేంద్ర చారి వెంకన్న, రమేష్, సోమయ్య పాల్గొన్నారు.



పాలకుర్తి : ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రజలకు చాటి చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రైతాంగ సైద పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ నాయకుల లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో

చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజతోపాటు ఆ పార్టీ నాయకులు ఐలమ్మ కాశ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సూచించారు. నాయకులు బుజేందర్, సోమయ్య, సారయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు. ఐలమ్మ కుటుంబ సభ్యులతో పాటు రజక వృత్తిదారుల సంఘం ఆధ్వ ర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఏదునూరి మదర్, చిట్యాల సమ్మయ్య, రాపర్తి మంజుల, చిట్యాల యాకయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.



స్టేషన్‌ఘనపూర్ : నేటి తరం యువతరానికి ఉద్యమ ఊపిరి చాకలి ఐలమ్మని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి ప్రభుత్వాలు ఐలమ్మ వర్ధం తి, జయంతి సభలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రజక వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ అక్కినపల్లి అంజయ్య, ఎంపీటీసీ గుర్రం రాజు, సంఘం మండల కన్వీనర్ అక్కినపల్లి అంజయ్య తోట సత్యం, కనకం గణేష్, గుండె మల్లేష్, గుర్రపు నర్సింహ, అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో కమిటీ చైర్మన్‌గా ప్రకటించటంతో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మలహాల్‌రావు, మండల అధ్యక్షులు బడితల రాజయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే ను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు స్వీట్స్ పంపిణీ చేశారు. నీతి, నిజాయితీకి అధిష్టానం గుర్తించి దుద్దిళ్లకు పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, మల్లారం వార్డ్ మెంబెర్ శ్రీధర్,ఉపసర్పంచ్ చంద్రయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పల్గులలో ఆలయ ప్రారంభోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని పల్గుల గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హాజరయ్యారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోట రాజబాబు, అన్నారం ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య, మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, పలుగుల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ చంద్రయ్య, సమ్మయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ : ఎమ్మెల్యే గండ్ర

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
జంగేడు పీఏసీఎస్ నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి జంగెడులో రూ.95లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పేరుతో ఎకరానికి రూ.10వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటును అందజేస్తున్నాడని అన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతు మరణిస్తే రైతు బీమా పథకం కింద రూ.5లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తూ కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచాడని అన్నారు. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎరువుల కోసం,విత్తనాల కోసం పైరవీలు చేసే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నేడు నాణ్యమైన విత్తనాలను అందిస్తూ, వ్యవసాయం దండగ అన్న గత పాలకుల మాటలను చెరిపివేసి రాష్ట్రంలో అందుబాటులో ఎరువులను అందిస్తున్నదన్నారు. ప్రతి 5వేల ఎకరాలకు ఒక రైతు వేదిక ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయ రంగాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. దేశంలో విద్యుత్ వినియోగంలో, సగటు రైతు ఆర్థిక వృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ గా



నిలిచిందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రంలో విద్యుత్తు కోతలు(పవర్ హాలిడే) ప్రకటిస్తున్న సందర్భంగా ప్రజలు గమనించాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ సహకార సొసైటీ బ్యాంకుల ద్వారా దాదాపు 115కోట్ల రుణాలు మంజూరు జరిగాయని అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భూపాలపల్లి మున్సిపాలిటీ అభివద్ధి వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన దాదాపు 150 కోట్లతో నిర్మించిన మెడికల్ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలేజీలను ప్రారంభించనున్నారని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు మెడిసిన్ చదివే అవకాశం వచ్చిందని తెలిపారు.మీరు ఒక్కసారి ఓటువేస్తే 5 ఏళ్ళు మీకు ఒక కొడుకుల పనిచేస్తున్నాననిఇప్పుడు సమయం ఆసన్నమైందని, మళ్ళీ మరోమారు సహకరించి, ఆశీర్వదించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంపెల్లి నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో పలువురు చేరిక

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కాసింపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువత ఆదివారం భూపాలపల్లి వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 13వ వార్డు కౌన్సిలర్ తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కక్కర్ల రాజు, సంఘ వెంకటేష్,కక్కర్ల రమేష్ ,దిలీప్,కోడెపాక దీపక్,కొలిపాక రాజు,ముక్కెర సాయి, కోడెపాక దీక్షిత్,గండి రోహిత్,గండి వినయ్ ,బొమ్మ ప్రదీప్,జోరు నవీన్, ఎల్దండి కృష్ణ, బొమ్మ ముఖేష్, సుఖేష్,పీసం ఈశ్వర్,తాటి శివ,శివాజీ,బాపూరావు, జాకారం, ప్రశాంత్, ప్రణయ్, రాజు, మహేష్, అనిల్, రాజు తదితరులు ఉన్నారు.



ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాబోయే వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల దృష్ట్యా మహదేవపూర్ పోలిస్‌స్టేషన్‌లో ఆదివారం కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల మత పెద్దలతో శాంతి పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్, ఎస్ ఐ రాజ్ కుమార్, అలాగే కాళేశ్వరం పోలిస్‌స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఇంచర్ల, జంగాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా జనగాం శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ- ములుగు



ఇంచర్ల జంగాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా జనగాం శ్రీనివాస్ గౌడ్ ను ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ముసిని పెల్లి మొండయ్య గౌడ్,బొడిగె బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంచర్ల, జంగాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా జనగం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా వేముల వేణు గౌడ్, సభ్యులుగా దూలం శ్రీనివాస్ గౌడ్,భీమగాని ఆనంద్ గౌడ్, బుడిగే కష్ణ గౌడ్,బుడిగ చేరాలు గౌడ్,దేశిని రమేష్ గౌడ్,మునిగాల సుధాకర్ గౌడ్, కాసగొని సంపత్ గౌడ్,మూసినిపల్లి రఘు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా బోడా బాలాజీ

నవతెలంగాణ -మహాముత్తారం



మహా ముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బోడ బాలాజీ నాయక్ బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్, మాహాముత్తరం మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, కాటారం సబ్ డివిజన్ అధికార ప్రతినిధి, బానోత్ జగన్‌నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దూలం మల్లయ్య గౌడ్, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేష్, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ మెండ వెంకటస్వామి, కొర్ర జగపతి నాయక్, డి బాపు, తెలంగాణ కళాకారుడు, కొండెంగల రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌ను కలిసిన జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం



ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబును ఆదివారం చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఏఐసీసీ 8 కమిటీలను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టి హైదరాబాద్ నుండి మంథనికి తన కాన్వాయ్‌లో వెళ్తున్న దుద్దిళ్లను మార్గ మధ్యలో చెల్పూర్ గ్రామం వద్ద గండ్ర సత్యనారాయణరావు శాలువా కప్పి శుభా కాంక్షలు తెలిపారు. ఎంపీపీ కావటి రజిత - రవి, నాయకులు తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

బీజేపీ ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా భూక్య రాజు నాయక్ దరఖాస్తు

నవతెలంగాణ- ములుగు

బీజేపీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్యా రాజునాయక్ పోటీ చేయడానికి దరఖాస్తును హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో ఉమ్మాశంకర్‌కు అందచేశారు. ఆదివారం పార్టీ కార్యకర్తలతో బయలుదేరి గట్టమ్మ తల్లి దర్శించుకొని హైదరాబాద్‌కు వెళ్లి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్,కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు జినుకల క్రిష్ణాకర్ రావు, ప్రచార కార్యదర్శిరుద్రరపు సురేష్ , బీజేపీ గిరిజన మోర్చ వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, గంగారం మండల అధ్యక్షులు వెంకన్న, కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

రజక సంఘం ఆధ్వర్యంలో చెన్నూరి వెంకటయ్య అధ్యక్షతన చేపట్టిన రిలే దీక్షలు ఆదవారం 12వ రోజు కొనసాగాయి. మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. చేన్నురి వెంకటయ్య, చెన్నురీ రాజు, చెన్నూరి శివ, కనుకుల మధునయ్య, దొడ్డిపట్ల మధు, దొడ్డిపట్ల శ్రీను, దోడ్డిపట్ల సమ్మయ్య వేములవాడ సారయ్య, గుండ్లపల్లో రాంబాబు, నున్నురి సాయి, చంద్రగిరి రాజు. విలసరపు రాము, సాధన కమిటీ కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీకి భూమి పూజ

నవతెలంగాణ-మహదేవపూర్



సూరారం గ్రామ ఎస్సీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ.5లక్షలతో ఆలయ కాంపౌడ్ కు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు తులసి మహేష్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, బందెల కిష్టయ్య, జనగామ సమ్మయ్య, గోల్కొండ రాజయ్య, దుర్గం బాలమల్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు

సీఐ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జడలపేట, బిస్మినగర్ గ్రామ మధ్యలోని రోడ్డం గతంలో కురిసిన వర్షానికి పాత చెరువు మత్తడి కారణంగా పూర్తిగా కొట్టుకుపోయింది. కాగా భూపాలపల్లి ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదేశాల మేరకు చిట్యాల సీఐ దాసరపు వేణు చందర్, ఎస్సై జంగిలి రమేష్ సూచనలతో ఆదివారం చిట్యాల ఎస్సై-2 ఎండీ శాఖాన్ ఆధ్వర్యంలో 10 ట్రాక్టర్లతో రోడ్డుకి మొరం పోయించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువకులు, ప్రజలు ఇటువంటి కార్యక్రమాలకు ముందుండాలని సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది లాల్ సింగ్, నవీన్, లింగన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి పీఏసీఎస్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహాదేవపూర్ పీసీసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ని భూపాలపల్లి పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, పాలకవర్గ సభ్యులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పూర్ పీఏసీఎస్ సీఈవో కుమ్మరి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



మండలంలోని నారాయణపూర్, పెద్దమ్మతల్లి, భూలక్ష్మి హనుమాన్, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం జరగగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి హాజరై గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాలకు అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసిందని అన్నారు. అనంతరం ఆలయాల అభివృద్ధికి తన వంతు విరాళంగా రూ.లక్ష అందించారు. అనంతరం గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ గణపతి, భక్తాంజనేయ, కాశీ విశ్వేశ్వర, నందీశ్వర,శ్రీ చక్ర సహిత దుర్గాదేవి, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు.

మొక్కులు చెల్లించుకున్న జీఎస్సార్

మండలంలో నారాయణపూర్ గ్రామంలో భూలక్ష్మి పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం గోరుకొత్తపల్లి మండలంలో గణపతి భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచులు గైకోటి సునీత రవి, సూదనబోయిన రజిత, ఎంపీటీసీ హమీద్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, పాపిరెడ్డి, గోరుకొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతిరావు పాల్గొన్నారు.

పొదిల్ల నాగమణి ఆశయాలు కొనసాగించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



పొదిల్లా నాగమణి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని పస్రాలో పొదిల్ల నాగమణి సంతాప సభ తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. సూడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. నాగమణి కుటుంబం దోపిడి వ్యవస్థ నిర్మూళనకు, సమ సమాజం కోసం పాటుపడిందన్నారు. ఆమె భర్తను, కొడుకు ను కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేసిందని అన్నారు. నాగమణి కూడా మండలంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని పేర్కొన్నారు. తునికాకు, కూలి పోరాటాల్లో పాల్గొందన్నారు. అలాంటి కార్యకర్త లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆమె కుటుంబాన్ని ఎల్లవేళలా పార్టీ ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం స్వామి, పొదిళ్ల చిట్టిబాబు, ములుగు జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ కొప్పుల రఘుపతి, ఎండి దావూద్, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, మండల నాయకులు సోమ మల్లారెడ్డి, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : జాక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జాక్ అధ్యక్ష కార్యదర్శులు జి జయ వసంత లక్ష్మి, తోకల వేణు డిమాండ్ చేశారు. ఆదివారం కూడా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరాహార దీక్ష కొనసాగింది. కళ్ళకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, ఉన్నతాధికారులు స్పందించి విద్యాశాఖలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న తమను ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు కనీస వేతన స్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రతి సమగ్ర శిక్ష ఉద్యోగికి జీవిత భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. మహిళా ఉద్యోగికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘము జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ పాషా, కార్యవర్గ సభ్యులు మహేందర్, సుదర్శన్, చంద్రకళ, సంపత్, నాగరాజు, సునీత, లావణ్య, మెండు కావ్య, జమున, సరిత, మల్లికార్జున్, శ్రీవాణి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా తనను నియమించిన ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకు పట్టణ అధ్యక్షులు ఎండీ నయాముద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలుతెలిపారు. ఆయనవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురైషి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తేశ్ సీనియర్ నాయకులు గుడల శ్రీనివాస్, శివరాజ్, నాగరాజు, వెంకటరమణ యూత్ కాంగ్రెస్ నాయకులు సొహెల్, మొహమ్మద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సాయిలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాట నికి మతతత్వ సంఘం పరివారం శక్తులు మతం రంగు అంటిస్తున్నారని ఆరోపించారు. రాచరికానికి వ్యతిరేకంగా తెగబడి తిరగబడ్డ పోరాటం తెలంగాణ సాయుధ రైతంగా పోరాటమని అన్నారు. ఆ పోరాటంలో మహిళలు, యువకులు, దళితులు, గిరిజనులు, అన్ని వర్గాల పాత్ర కీలకంగా ఉందన్నారు. చిట్యాల ఐలమ్మ తో పాటు అజ్ఞాత వీరవనితలు, వీరులు అనేకమంది ఉన్నారని గుర్తు చేశారు. భూమికోసం ,భుక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తులు మత ప్రాతిపదికన జరిగిన పోరాటంగా చిత్రీకరించే కుయుక్తులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాటి పోరాటంలో బిజెపి దాని పరివారం పాత్ర లేదని తెలిపారు. ఈ పోరాటంలో ముద్దు మైనోద్దీన్, అల్లం కుంద మీరు, సోయా బుల్లాఖాన్ మూర్తుజా హైదర్ సయ్యద్, ఇబ్రహీం బంధంగి, దొడ్డి కొమరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి అనేకమంది వీరులు పోరాడి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. ఆ పోరాటంలో నాలుగువేల మంది విప్లవ వీరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. చరిత్రకు వక్రభాషలు చెబుతున్న మతతత్వవాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 10న వీరనారి ఐలమ్మ వర్ధంతిని జరుపుకుంటున్నామని తెలిపారు. 10 లక్షల ఎకరాల భూముల్ని పేద ప్రజలకు పంచన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదన్నారు. అమరుల ఆశయాల కోసం భూ పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు ఏ రమేష్, జి శేఖర్,ఏ మహేందర్, మేకల మహేందరు, రవి, రజిని, కోమల, రజిత, రాజశేఖర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తి తో ముందుకు సాగుతాం..

గణపురం : చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెన్నూరు రమేష్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ



వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐలమ్మ చేసిన భూస్వామ్య వ్యతిరేక పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందన్నారు. నిజాం కు వ్యతిరేకంటా ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలను చైతన్యం పరిచిందన్నారు. చాకలి ఐలమ్మ అడుగు జాడల్లో నడుస్తూ నేటి యువతకి ఆమె జీవితాన్ని ఒక పాటంగా నేర్పాలన్నారు. మండల కమిటీ నాయకులు కర్క రాజమౌళి, ఇంజపెల్లి రవికుమార్, ఎండీ మబ్బుల్ బీఎస్‌కే సాదిక్, ఎస్కే ఇమామ్, ఎస్ కే అజిత్ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతంరంగు పులుమడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు పొలం రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొలం చిన్న రాజేందర్ అధ్యక్షతన మండల కేంద్రంలోని పోలంపల్లిలో చిట్యాల ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొలం రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో ఆర్ఎస్ఎస్ గాని, దాని రాజకీయ విభాగమైన బీజేపీ గాని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎక్కడా పాల్గొన్న చరిత్ర లేదని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రెండు మతాల మధ్యలో జరిగిన పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. ఇది పీడితులకు పాలకులకు మధ్య జరిగిన వర్గ పోరాటం అన్నారు. మండల కమిటీ సభ్యులు మానేటి బాపు, పొలం రాజశేఖర్, మరియు తోటపల్లి మధుకర్, దుబాకీ సురేష్, బీసుల నాగేష్, బన్నీ, వంశీ, తోట రాజయ్య, జోడే మురళి, గొరిగే చందు, రామినేని శిష్మ ఉన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రజక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సంఘం జిల్లా నాయకులు చెన్నూరి వెంకటయ్య మండల అధ్యక్షులు చెన్నూరి రాజు



పాల్గొని ఐలమ్మ సేవలు కొనియాడారు. డాక్టర్ చంద్రశేఖర్, సంఘం ఉపాధ్యక్షులు చెన్నూరి శివ,కుల పెద్దలు దొడ్డిపట్ల సమ్మయ్య,శ్రీను,శంకర్ విలాసగరం రాము, దొడ్డిపట్ల మధూకర్, కనుకుల మధునయ్య చెన్నూరి సంతోష్, గుండ్లపెల్లి రాం బాబు, పూసాల రాజేష్, వేములవాడ సారయ్య, నస్పూరి సాయి,సిద్దు, చంద్రగిరి రాజు,శ్రీనివాస్ (లాబ్ టెక్నీషియన్) తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ కరపత్రాలు విడుదల

మహాముత్తారం : మండలంలోని యామన్ పల్లి ప్రధాన కూడలిలో చాకలి ఐలమ్మ వర్ధంతి కర పత్రాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, డివిజన్ అధికార ప్రతినిధి బానోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, ఆదివారం ఆవిష్కరించారు. నిజాం పరిపాల నుండి రజాకర్ల వరకు హడలెత్తించిన సాకలి ఐలమ్మ వీరవనితను గొప్పగా చాటుకోవాలని అన్నారు.

ములుగు : జిల్లా స్థాయిలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మన్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అని కొనియాడారు. సంక్షేమ భావన కార్యాలయ సిబ్బంది బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, జీవన్ విజయ్ కుమార్, కుమారస్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

మల్హర్ రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలో రజక సంఘం, కొయ్యుర్ లో జాతీయ బీసీ సంఘం, కుల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించి, ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, బిసి సఘాల నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నాగజ్యోతిని అసెంబ్లీకి పంపిద్దాం...

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు

నవతెలంగాణ - ములుగు

ములుగు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని బారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిద్దామని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కాకుల మర్రి లక్ష్మణ్‌బాబును నియమించిన అనంతరం మొదటి సారిగా ఆదివారం ములుగు జిల్లాకు వస్తున్న సందర్భంగా ములుగు జెడ్పీ చైర్ పర్సన్,ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి, రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి తో గట్టమ్మ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడే నాగజ్యోతి ఎమ్మెల్యేగా గెలిపించేందుకే సీఎం కేసీఆర్ తనను ములుగు జిల్లాకు అధ్యక్షుడిగా పంపించారని అన్నారు. నాగజ్యోతిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ని ప్రజలందరూ ఆదరించి బారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఏటూరు నాగారానికి ఫైర్ స్టేషన్ మంజూరు అయ్యిందని అన్నారు. జిల్లా అభివృద్ధికి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రూ.20 కోట్లు,జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్ రూ.56 కోట్లు కేటాయించారని తెలిపారు.

గులాబీ జెండా ఎగరేస్తాం : బడే నాగజ్యోతి

ములుగు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులం అందరం ఏకమయ్యామని ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని ములుగు జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే నిరాధారణమైన ఆరోపణలు చేస్తుందని అన్నారు.

రియల్ ఎమ్మెల్యే కావాలి : రెడ్కో చైర్మన్

ములుగు నియోజకవర్గానికి రీల్ ఎమ్మెల్యే వద్దని రియల్ ఎమ్మెల్యే కావాలని రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు మూడు నెలల ముందే ఎమ్మెల్యే



అభ్యర్థిగా బడే నాగజ్యోతిని సీఎం కేసీఆర్ ప్రకటించారని అందరం కలిసికట్టుగా పనిచేసి నాగజ్యోతిని గెలిపిస్తామని అన్నారు. నాగజ్యోతి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనతో ములుగు నియోజకవర్గంలో బారీ చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్లపుచ్చయ్య,మండల అధ్యక్షులు ములుగు బాదం ప్రవీణ్, వెంకటాపూర్,గోవిందరావు పేట తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట, ఎంపీపీ లు గండ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్,రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామ్మోహన్ రాయ్ ఆత్మ చైర్మెన్ లు దుర్గం రమణయ్య, చంద చక్రపాణి , ముఖ్య నాయకులు మంద రవి, బీసీ జిల్లా అధ్యక్షులు సురేందర్, పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.